# దేవుని యొక్క సర్వజ్ఞత

## మన దేవుడు "నేర్చుకునేవాడు" కాడు

క్రీ.శ. మూడవ సహస్రాబ్ది ఆరంభ దశలో యాంత్రికరంగ ప్రపంచం నాగరికతల్లో ప్రబలమైయున్న మూఖ్యాంశం విద్యను నొక్కి చెప్పడమే. నవ నాగరికతను దాని చిక్కులన్నిటితో కూడ విజయవంతంగా ఎదుర్కొనడానికిగాను సమాచారాన్ని సంపాదించాలనే గ్రహింపు అధికమౌతుంది. గంభీరమైన రహదారుల[1] సమాచారాన్ని వృద్ధి చేయడంలో ఉన్న ఉత్సాహానికి యిది జవాబిస్తుంది. వివేకపు వికాసంపట్ల ప్రజలకున్న వాంఛ పెంచబడుతూ కొనసాగింపబడుతున్న విద్యా కార్యక్రమాలే సాక్ష్యమిస్తున్నాయి.

తెలిసికోవాలన్న కోర్కెతో మానవ స్వభావం అభివర్ణించబడుతుంది. రెండేండ్ల బాలుని చర్యలే కార్యరూపంలో ఉన్న కుతూహలం యొక్క ప్రదర్శనమైయుంది. అయిదేండ్ల బాలుని నిర్దాక్షిణ్యమైన ప్రశ్నలు అనేక మంది తల్లిదండ్రులను చిక్కుపరచుతూ, కలవర పెడుతున్నాయి. కార్యనిపుణులు ఎక్కువ ప్రభావవంతంగా పని చేయడానికిగాను ఇరవై, ముప్పై సంవత్సరాలు నేర్చుకునే విధానానికి తమ్మును తాము లోబరచుకొంటున్నారు. పాండిత్యాన్ని పెంచుకోవాలని నొక్కి చెప్పడాన్ని తెలిసికోవలసిన అవసరమే లేదు. మనం యింకా నేర్చుకోవాలనే గ్రహింపు నేర్చుకొనడానికి ఎక్కువగా ఉద్దేశాన్ని కలిగిస్తుంది. మనం నేర్చుకోగలమనే విశ్వాసముంది గనుక కృషి జరుగుతుంది. ఇదంతా మనకు బాగా తెలిసిందే. వాస్తవానికి, అన్వేషించాలి, కనిపెట్టాలి, సాధించాలనేది మానవ నైజం యొక్క స్వభావంలో కన్పిస్తుంది.

ఏదియెలాగున్నా, నరమాత్రులంగా తెలివిని సంపాదించుకొనడంలో మనం ఆశకలిగి యుండవచ్చు. సాంకేతిక విద్యా యుగంలో, తెలివిని బహు నైపుణ్యంగా ఉపయోగిస్తూ ఉండగా, అనేక లాభాలు కలుగుతున్నాయి. ఎరుకైన సాధనలయొక్క వివేకానికి స్వస్తి చెప్తాం. మానవ పురోభివృద్ధి అనే ఈ మెరుపుకు లేక సాధనకు "తగ్గుముఖం" ఉందా? అవును! "తప్పుడు వివేకం" అని పిలువబడే ఒక అంటు వ్యాధి ముందుకు పొడుచుకొని వస్తుంది. ఆ వ్యాధి లక్షణాలుగా సహింపనలవికాని గర్వం, దుష్ట చేష్టలతో కూడిన అహంభావ స్థాపన, వాస్తవ విరుద్ధమైన నమ్మిక, "సమస్తానికి మానవుడే కొలమానం" అనే తక్కువ చేయబడని లేక తృప్తిపరచబడని విశ్వాసం. ఈలాటి ఒక విశ్వాసపు వేదికను "మానవ కేంద్రితమైన దేవత్వం" అని పిలుస్తారు.[2] మానవ మనోతత్వంలో ప్రాణ సంకటమైన దోషాన్ని అది కప్పుతుంది. మనకు కలిగియున్న అవలోకనములన్నిటితో, మనచుట్టు ఆవరించియున్న దేవుని యెదుట మన వివేకము శూన్యము అనే సంగతిని మనలో ఎక్కువ మంది యింకా నేర్చుకోలేదు (1 కొరింథీ. 1:18-25).

దేవుని సర్వ వ్యాపకత్వానికి అనుగుణమైనది ఆయన సర్వజ్ఞత: దేవునికి అనంతమైన

సార్వత్రికమైన సంపూర్ణమైన తెలివి ఉంది.[3] లేఖనాల్లో యిది నొక్కి చెప్పబడింది. దేవుని గూర్చి యోబు తన స్నేహితులతో మాట్లాడుతూ, "ఆయన భూమ్యంతములవరకు చూచుచున్నాడు; ఆకాశము క్రింద దానినంతటిని తెలిసికొనుచున్నాడు" అని పలికాడు (యోబు 28:24). సామెతలు పలికిన జ్ఞాని యిలా అన్నాడు, "యెహోవా కన్నులు ప్రతి స్థలముమీద నుండును. చెడ్డవారిని మంచివారిని అవి చూచుచుండును" (సామెతలు 15:3). దేవుని సర్వజ్ఞత యొక్క శాఖోపశాఖలు అనేకములు. అనేక ప్రశ్నలు రేపవచ్చు. ఉదాహరణ కొరకు కొన్నింటిని ఆలోచన చేద్దాం.

## అది లేవనెత్తే ప్రశ్నలు

"దేవుడు ఎలా తెలిసికొంటాడు?" అనే ప్రశ్న తరచుగా అడుగబడుతుంది. సర్వజ్ఞత మరియు "సర్వాంతర్యామి"ననేవి ఒక దానినొకటి రుజువు చేసికొంటున్నాయని మనం యింతకుముందే చెప్పుకున్నాం. "నీకు ఎలా తెలుసు?"నని కథ చెప్పేవానిని అడిగిన వానిగూర్చి నీ వెప్పుడైనా విన్నవా? తరచుగా ప్రతిధ్వనించే జవాబు ఏమంటే "నేను అక్కడ ఉన్నాను" అనేదే! అనంతమైన స్థాయిలో, దేవునితో అదే వాస్తవం. వాస్తవాలను సేకరించే రిపోర్టర్ (విలేఖరి) వలె దేవుడు విషయాలను తెలిసికొంటాడనే నిర్ణయానికి దీనిని బట్టి ఎవడును రాకూడదు. మనం దేవుని స్వభావాన్ని గూర్చి చదువుతున్నామేగాని, మనుష్యుని స్వభావాన్ని గూర్చి కాదని జ్ఞాపకం ఉంచుకోవాలి. ఉండడం అనే ఆయన స్వభావం ఎలాటిదో ఎరగడం అనేది కూడా ఆయన స్వభావమైయుంది. దేవుడు నేర్చుకోడు, ఆయనకు ముందుగానే తెలుసు. సర్వస్థలాల్లో ఒకే సమయంలో ఉండగల ఆయన స్వభావం, ఆయన ఎలా తెలిసికోగలడో ఎరగడానికి మనకు తార్కికంగా సహాయ పడుతుంది.

కొన్ని సార్లు అడుగబడే మరొక ప్రశ్న ఏమంటే, "మినహాయింపేమీ లేకుండ, దేవుడు నిజంగానే అంతా ఎరిగి యుంటాడా?" తొందరపాటుగా ఏమి చెప్పాలనే తలంపు వస్తుందంటే, "నేను అలా నిరీక్షిస్తున్నాను. ఎందుకంటే ప్రతిదీ ఆయనకు తెలియ కున్నట్టయితే, తనకు తెలియని ఒక్క సంగతి ఆయనకు ఆపద తెచ్చేదైయుంటుంది. ఆ విధంగా దేవుడుగా ఉండకుండ ఆయన తొలిగించబడతాడు." ఆ ప్రశ్నకు యింకా అధికమైన జాగ్రత్తతోకూడిన జవాబు అవసరం. "ఎరుగుట" అనే పదం ఎలా ఉపయోగించ బడిందో చేయవలసిన ఆలోచన అందు చేర్చబడుతుంది.[4]

దేవుడు తన్నుగూర్చి తాను లోపలనుండే ఎరుగును – ఆయనను గూర్చి ఆయనకు బాగా తెలుసు (1 యోహాను 1:5). తనకు వెలుపలనున్న ప్రతిదీ కూడా ఆయనకు తెలుసు – అంటే, ఆయన సృష్టి, మనవాళితో సహా (యోబు 34:21). ఆయన సర్వజ్ఞత (సంపూర్ణ జ్ఞానం) మన అంతరంగ పురుషునిలోగుండ లోనికి చొచ్చుకొని పోతుంది. దేవునికి ప్రతి ఆలోచనయు తెలియునని కీర్తన రచయిత కేకవేశాడు (కీర్తన. 139:2). అవును, మినహాయింపు ఏమీ లేకుండ దేవుడు ప్రతిదానిని ఎరుగును.

దేవుడు ఎలా తెలుసుకొంటాడు, ఏ మేరకు ఆయన ఎరుగును అనే విషయాలమీద

ప్రశ్న యింతవరకు కేంద్రీకరించబడింది. తరచుగా అడుగబడిన మరో ప్రశ్న: "అది అలాగైయుంటే, ఏమి జరిగియుండేదో దేవునికి తెలియునా ...?" సాధారణంగా యిలాటి ప్రశ్న భవిష్యత్‌కు సంబంధించినదైయున్న సంగతిని మరచిపోకూడదు. ఉన్నట్టుండి యేర్పడు సంభవాన్ని గూర్చి మాట్లాడుతుంది, సంఘటనల యొక్క మార్గాన్ని మార్చునది, ఇంకను సంభవింపని – దానిని గూర్చి అది అడుగుతుంది. ఎదురుచూడని విధంగా సంఘటనలు సంభవించినట్టు ఆలోచించే మనుష్యులవలన ఈ ప్రశ్న అడుగబడింది. ఏదియెలాగున్నా, అది నరుని ఆశ్చర్యపర్చుతుందేమో గాని, దేవుడు ఎన్నడును ఆశ్చర్యపడడు. ఉన్నట్టుండి ఏర్పడే భూత, వర్తమాన, భవిష్యత్తుల్లోని సందర్భాల ప్రతిఫలం అయినా సరే ఆయనకు తెలుసు. మరొక విధంగా చెప్పాలంటే "అది అలాగైయుంటే, ఏమి జరిగియుండేదో"; అది అలా "జరుగకుంటే ఏమి జరిగియుండేదో" ఆయనకు తెలుసు. సిద్ధాంతంగా ఉన్నది నిజంగా మారితే కూడా అది ఎలాగుంటుందో ఆయనకు తెలుసు (మత్తయి 11:21, 22). అది ఆయన సర్వజ్ఞతయొక్క తప్పునిసరియైన ఫలితమైయుంది.

నిత్యత్వమంతటిలో ప్రతిచోట ఆయన ప్రసన్నత ఆయన సర్వ వ్యాపియైయున్నట్టును; నిత్యత్వమంతటిలో ఏక కాలమందు ప్రతి దానిని ఎరగడం ఆయన సర్వజ్ఞతయై ఉంది. మానవ దృక్పథంనుండి, దేవునికి సమస్తం తెలిసింది, తెలుస్తుంది, తెలియబోతుంది అని అంటాం. ఇది మనకు సంబోధింపబడిన బైబిలు భాషయైయుంది. దేవుని దృష్టిలో అది కాలములేని సార్వత్రికం. ఆయనకు, గతంగానీ భవిషత్తుకానీ కేవలం "ఇప్పుడే." ఆయన ఉనికి, ఆయన ప్రసన్నత, ఆయన తెలివి ఏక కాలికం. మన కాలంలోను, నిత్యత్వంలో కూడ ఉంది. "అట్లయితే" అనే ప్రశ్నలు మన తప్పుడు ప్రతిపాదనల మీద ఆధారపడ్డాయని దీనంతటి అర్థం. మన గ్రహింపు లేమినుండి అవి ఎదిగాయి.

## అది తెచ్చే పోరాటాలు

దేవుని సర్వజ్ఞత బహుముఖతతో మనం పోరాడడం కొన్ని కారణాలను బట్టి కష్టమౌతుంది. (1) దేవుడు, మనము, వ్యత్యాసమైన గ్రహణశక్తి పరిమాణాలలో ఉన్నాం (యెషయా 55:8, 9). (2) తన్ను తాను బయలుపరచుకునేవరకు దేవుడు తెలియబడక ఉంటాడు, మరియు ఆయన ప్రత్యక్షత ఏరి కోరేదిగాను, పరిమితిగాను ఉంటుంది (ద్వితీయో. 29:29). (3) చాలినంత ప్రత్యక్షతను దేవుడు ప్రసాదించినా (2 పేతురు 1:3), గ్రహించడం కొన్నిసార్లు కష్టం (2 పేతురు 3:15, 16). (4) భూమిమీద మనం కాలం యొక్క హద్దులలో ఉంటాం. అందువలన వెనువెంట జరిగేది కట్టకడపట జరిగేదిగా చూడడానికి మనం మొదలు పెడతాం (యాకోబు 4:13–16). (5) అతి ప్రాముఖ్యంగా, కేవలం మన గ్రహింపులో మనం పరిమితులం మాత్రమే గాక, మన జీవితాలలో పాపమనే లోపం కూడా ఉంది (రోమా 3:23).

ఈ అడ్డంకులు నిరాశకు మనలను నడిపింపవచ్చు. మనం అందులో మునిగిపోయి భీతిచెందవచ్చు. మన యెదుట నిలిచిన తొలి అడ్డంకు జయించడానికి కష్టతరమైనదిగా

కన్పించవచ్చు. "దేవుడు 'సంపూర్ణంగా మరియొకరై'నట్టయితే, ఆయనతో సంభాషించ డానికి ఆరంభించేదెలా?" రెండవ అడ్డంకు ఈ ప్రశ్నను లేపుతుంది, "ఆయన ప్రత్యక్షత ఏరి కోరేదిగాను, పరిమితిగాను ఉన్నట్టయితే, నేను దేవుని వెదకగోరినప్పుడు నేను ఎటు తిరగాలి?" మరొక బాధకు దోహదమయ్యే మూడవ అడ్డంకు: "ప్రత్యక్షతను గ్రహించడమే కష్టమైనప్పుడు, దేవుడు బయలుపరచుకున్న ప్రత్యక్షతలో ఆయనను కనుగొన్నాననే నిశ్చయత నేను ఎలాగు కలిగియుండగలను?" నాల్గవ అడ్డంకు వాస్తవమైన ప్రశ్నను రేపుతుంది: "వెనువెంటది – ఇప్పటిది – చిట్టచివరిది కాకపోతే, అనుదినము నా జీవితాన్ని నడిపించుకొనేది ఎలా, దానికి విలువకట్టేది ఎలా?" ఆఖరి అడ్డంకు తీవ్రమైన సమస్యను తెస్తుంది: "నేను పాపినైనందున, ఏ నిరీక్షణయైనా ఏ ఆధారాన్నిబట్టి నేను పెంచుకోవచ్చు? అటు తరువాతను గూర్చి ఏమియు చెప్పకుండగనే, ఎల్లప్పుడు ఉంటూ, నా వెనుకను ముందును ఎల్లప్పుడు ఎరిగిన దేవుని యెదుట నేను చావక బ్రతికియుండడం సాధ్యమా?" ఇవి తీవ్రమైన ప్రశ్నలు. ప్రాముఖ్యమైన అనేక ప్రశ్నలకువలె, అంత తేలిగ్గా వాటికి జవాబులు చెప్ప వీలుపడదు. ఏదియెలాగున్నా, జీవితానికి నిజంగా సంబంధించిన, పై ప్రశ్నలవంటి వాటికి, పరిష్కారాలు కనుగొనడానికి ప్రయాసపడదాం.

దేవుని సర్వజ్ఞానమును గూర్చి మనం చదివేటప్పుడు జ్ఞాపకం చేసికొనేలా మన ఎదుట ఉంచబడిన ఒక సవాలు ఏమంటే, ఆయన సర్వజ్ఞత ఆయన చిత్తమునకు సమము కాదు. ముందుగా లేపబడిన ప్రశ్నలలోని ఉద్రిక్తతను యిది కొంతవరకు తగ్గిస్తుంది. దేవుడు సమస్తమును ఎరుగును అనేది వాస్తవమైనందున జరుగునదంతా ఆయన చిత్తమై ఉందని అర్థం కాదు. దైవత్వంతో మానవ పోలికలు పరిమితమైనవి, కాని అర్థం చేసికొనడానికి సహాయపడేలా ఈ పనికి మనం దిగుతాం.

దేవుడు, విశ్వ పరిజ్ఞానముతో ప్రజలు భౌతికమైన అనారోగ్యములన్నింటికంటె కూడా తీవ్ర పతనావస్థలో ఉన్నారని గ్రహించును (యెషయా 64:6); కాని "ఎవడును నశింప వలెనని యిచ్ఛయింపక అందరును మారుమనస్సు పొందవలెనని ఆయన కోరుతున్నాడు" (2 పేతురు 3:9; NEB). గనుక, ఆయన నేర్పిస్తాడు (యోహాను 6:45), హెచ్చరిస్తాడు (లూకా 12:4, 5), నశించేవారిని తప్పించడానికి కావలసిన సమస్త సహాయము చేస్తాడు (యోహాను 3:16).

## అది ప్రసాదించే వివరణ

ఇప్పుడు లేఖనాల్లో ఉండే ప్రవచనాన్ని ఆలోచించడానికి మరలుదాం. మొదట, బైబిల్లోనుండి తొలిగించలేనంతగా ప్రవచనం వ్యాపించి ఉంది. దాన్ని తొలిగించితే పదింట ఒక భాగం బైబిలును అక్షరార్థంగా నాశనము చేసినట్టే. అటుమీదట బైబిల్లోని ఎక్కువ భాగం న్యాయంగాను, పొందగలదిగాను, కనీసం ఎక్కువ చదవడానికి అనుకూలంగాను కూడా ఉండదు. పెద్ద చిన్న ప్రవచన గ్రంథాలు లేని బైబిలును, మరియు చారిత్రక రచనల్లో చెదరియున్న ప్రవచనాలను, ప్రభువు బోధలో ఉన్న అధిక సంఖ్యతోకూడిన ప్రవచనాలను, ప్రకటన గ్రంథాన్ని తొలగించిన బైబిలును ఊహించి చూడు? ఈ లేఖన భాగాలు అందులో చెక్కుచెదరనివిగా ఉండక పోయినట్లయితే, బైబిలు బైబిలే కాదు.


దీనినుండి మనం ఏ తీర్మానానికి రాగలం? బైబిలు, విశాలమైన ప్రవచనపు కొలతల్లో, దేవుని సర్వజ్ఞతకు (సర్వ జ్ఞానానికి) అద్దమైయుంది. ప్రవచనమనేది భవిష్యత్తుకు సంబంధించింది కాకపోయినా యిది నిజమై యుంటుంది. ప్రతి ప్రవచన నెరవేర్పువరకు తాత్కాలికంగా వాటిని నిలిపివేసినట్లైతే అది నిజం కాదు. ప్రవచన నెరవేర్పు ప్రవక్తయొక్క నమ్మదగిన తనానికి రుజువుగా స్థాపించబడుతుందని మనం చెప్పబడ్డాం (ద్వితీయో. 18:22).

బైబిలు ప్రవచనాలలో అనేకాలు నెరవేర్చబడలేదు. కొన్ని చరిత్రలో యింకను నెరవేర్చ బడవలసియున్నాయి, అనేకాలు కాలాంతాన్ని సూచిస్తున్నాయి. అప్పుడు, బైబిలు ప్రవచ నాలు దేవుని సర్వజ్ఞానాన్ని ఎలా రుజువు చేస్తున్నాయి? బైబిలు కాలాల్లో పలుకబడిన అనేక ప్రవచనాలు దాదాపుగా వెంటనే నెరవేర్చబడ్డాయి; మరికొన్ని కొంతకాలములోనే నెరవేర్చబడ్డాయి; శతాబ్దాలు వేచియున్నమీదట యింకను తక్కినవి నెరవేర్చబడ్డాయి.[5]

చరిత్రయొక్క హద్దులచే బంధింపబడియున్న నరులు దేవుని భవిష్యత్ జ్ఞానము అని పిలిచేదానికి నెరవేర్చబడిన బైబిలు ప్రవచనాలు శ్రేష్ఠమైన ఉదాహరణగా ఉంది. "భవిష్యత్ జ్ఞానము" అంటే ముందుగా ఎరగడం; "వాటిని గూర్చి ముందుగా ఎరిగి యుండడం." సంభవాల యొక్క "మామూలు" క్రమాన్ని ఈ జ్ఞానము నిజంగా వెనుకది ముందు చేస్తుంది. ఒక సంఘటనను గూర్చిన తెలివి అది జరిగిన తరువాత మనం ముందుగానే ఎరిగియున్నామని తలంచుతాం. కొన్ని సంఘటనలు జరుగుతాయని మనం నిశ్చయం కలిగియుండవచ్చు. తప్పు అయ్యుండడం యిబ్బందికరం కాదా? కొన్నిసార్లు మనం తప్పేనని మనకు తెలుసు!

దేవుడు తప్పు కాదు. ఏమి జరిగిందో, జరుగుతుందో, చరిత్రలో (కాలంలో) ఏమి జరుగనైయుందో నిత్యత్వంలో దేవునికి తెలుసు. బైబిలు లేఖకులును మనమును దేవుని భవిష్యత్ జ్ఞానము అని చేసే వర్ణన అపరిమితమైన ఆయన మనస్సును పరిమితమైన మార్గంలో చేసేదే (అపో. 2:23; రోమా 11:2ఎ). అది వేరు విధంగా ఉండదు. ఆయనను ఆయన సంపూర్ణతలో మరియు ఆయన అవలోకనముతో మనం "చూడాలని" ఆయన కోరుకొనియున్నట్టయితే, దానిని తప్పక మనకు అనుగ్రహించేవాడే; అయితే మనం పాపులమైయున్నట్టు, మనం నేడున్న మనుష్యులవలె ఉండియుండక పోయేవారమే.

దేవుని సర్వజ్ఞతను (సర్వజ్ఞాన్ని) చూడడానికి ఈ క్రింది పటం సహాయపడవచ్చు:



పటంలోని వెలుపలి గీతలు నిత్యత్వము పరిమితమైనదని సూచించడానికి ఉద్దేశింపబడలేదు. లోపలనున్న దీర్ఘచతురస్రము కాలానికి సంబంధించిన ప్రతిదానిని సూచిస్తుంది. దేవుని ప్రసన్నత తప్ప, ఆ దీర్ఘచతురస్రంలో సూచింపబడింది అంతరించిపోతుంది. ఆయన చరిత్రలోను, నిత్యత్వంలోను ఒకేసారి ఉనికి కలిగియుంటాడు. కాలము ముగిసిన తరువాత, నిత్యత్వంలో దేవుడును రక్షింపబడినవారును ఉంటారు. దేవుడు తన సర్వత్రపు ఉనికిలోను, తన సర్వజ్ఞతలోను దానినంతటిని "చూస్తాడు" దాన్ని అలా "చూడడం" మనకు కష్టం, వాస్తవంగా అసాధ్యం. ఈ గంభీరమైన దృశ్యం పౌలుయొక్క ఈ క్రింది ఆశ్చర్యార్థాన్ని అభినందిస్తుంది.

> ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింప నెంతో అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు … ఆయన మూలమునను ఆయన ద్వారాను ఆయన నిమిత్తమును సమస్తము కలిగియున్నవి. యుగములవరకు ఆయనకు మహిమ కలుగును గాక. ఆమెన్ (రోమా 11:33–36).

సూచనలు

[1] Philip Elmer-DeWitt, "Battle for the Soul of the Internet," *Time* 144 (July 1994): 50-55. [2] *Anthropos* అనేది నరునికి సంబంధించిన గ్రీకు పదం. "Anthropocentric" అంటే "మానవ కేంద్రమైన," "Divinity" అనేది దేవత్వానికి సంబంధించింది. తన సొంత దృష్టిలో సమస్తమునకు కేంద్రముగా మార్చి, మనిషి దేవుడుగా మారిపోయాడు. [3] E. H. Ijams, *The Reality of God* (Nashville: Williams, 1978), 12, 120. [4] మనం ఎలా తెలిసికొంటాము అనే దానిమీద ఈ పరిశీలనలో మన దృష్టి నిలుపలేదు. మనం సంపాదించే తెలివిలో కొంత మన అనుభవంతో సంబంధం కలిగియుంది. [5] 1 రాజులు 11:29–32/12:15, 20; 1 రాజులు 21:23; 2 రాజులు 9:31–37/2 రాజులు 19:20–37; యెషయా 40:3/మత్తయి 3:3; యెషయా 42:1–4/మత్తయి 12:18–21; యోవేలు 2:28–32/అపొ. 2:16–21; మొదలగునవి.